ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం: 33

# ప్రభువు యొక్క రాకడ

## (THE COMING OF THE LORD)

మత్తయి 24:32–51, "మీరనుకొనని ఘడియలో మనుష్య కుమారుడు వచ్చును. గనుకయే మీరును సిద్ధముగా ఉండుడి".

దేవుని ప్రవక్త దీని గూర్చి ఏమి చెప్పి యున్నాడో మనము చదువుదాము:–

ప్రతిదీ ఎంతో గొప్పగా ఆ దినమున యుంటుందని బైబిలు చెప్పినది (బాప్తిస్మమిచ్చు యోహాను గూర్చి), ప్రతి లోయ ఎత్తుచేయవలెను, ప్రతి పర్వతమును ప్రతికొండయు అణచవలెను, వంకరివి చక్కగాను కరుకైనవి సమముగాను ఉండవలెను (యెషయా 40:3 – 5). ఏమిటి, ఆ బయటయున్నవారు ఏమని ఆలోచిస్తారో నేను ఊహించగలను. యోహాను వచ్చి, లేక ఈ గొప్ప క్రీస్తురాకడను సూచించువ్యక్తి వచ్చి, లోయలన్నిటిని చదును చేసి వాటి మీద గడ్డి పరుస్తాడని వారనుకొన్నారు (యోహాను 1:15–23).

ఓ, ఈదినమున చేసినట్లుగా అదంతయూవారు ఒక విధముగా నిర్ణయించుకొనిరి. కాని అది ఎంతో దీనముగా యుండెను, కనీసము అపొస్థలులు కూడా దానిని గ్రహించుటలో తప్పిపోయారు. వారన్నారు." లేఖనము ఎందుకు ఈరీతిగా చెప్పుతుంది... నీవు బలియాగము కొరకు పైకి వెళ్ళుచున్నావు ఏలీయా ముందుగా రావలెనని లేఖనము ఎందుకు చెపుతుంది?" " (మత్తయి 17–10–13).

ఆయనన్నాడు, "అతడు ఇదివరకే వచ్చాడు, మీరు దానిని ఎరుగలేరు". మరియు మనుష్య కుమారునికి, వారు దానినే చేయుదురు కాని "యోహాను," యేసు అన్నాడు, అతని గూర్చి వ్రాయబడినదే అతడు చేశాడు, మరియు వారు అతనికి చేయవలసిన దానినే తప్పకచేశారు. "ఆరీతిగానే మనుష్య కుమారుచును శ్రమపడాలి", అని అన్నాడు.

ఏమిటి, యేసు భూమి మీద యుండియున్నాడని యూదులలో కనీసము .

1/3వంతు వారికి కూడా తెలియదని నేను ఊహిస్తాను, ఎక్కడో ఒక విపరీతమైన వ్యక్తిని గూర్చి వారు వినియుంటారు. కాని వారు దానిపట్ల ఏమియు శ్రద్ధచూపలేదు, అదే జరుగుచున్నది. "ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను, ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు". (యోహాను 1:11)

ఇప్పుడు, దానినే నేను నమ్ముతాను... ఇప్పుడు, ఆయన రహస్యముగా వస్తారని అది చెప్పలేదు, కాని ఎత్తబడుట ఒక రహస్యమైయున్నది. కాబట్టి ఆయన వచ్చినపుడు అది ఎంతో రహస్యముగా యున్నట్లైతే, ఇంకా ఎంత ఎక్కువగా ఎత్తబడుట తెలియకుండా వుంటుంది. తిన్నగా వాళ్ళంటారు, మంచిది, మేము తప్పక ఎత్తబడుటను కలిగియుండాలి, మరి భూమి "మీద ఈ తీర్పులన్నీ ఏమిటి".

ఆయనంటాడు, "అది ముందే జరిగిపోయినది, మీకు దాని గూర్చి తెలియదు". చూశారా?

అది రాత్రివేళ దొంగవలె యుండును. (1థెస్స 5:1-11 2 పేతురు 3:10 ప్రకటన 3:3 16:15).

ఇప్పుడు అది ఆరీతిగానే జరుగుతుంది, మరియు అది అయిపోయినది... ఒక గుంపు దేవదూతలు పాటలతో దిగివచ్చి, సమాధులను త్రవ్వుటకాదు. నీవు కన్ను తెరుచునంతలో, కేవలము ఒక రెప్పపాటులో మనము మార్పుచెందుతామని బైబిలు చెప్పియున్నది (1 కొరింథీ 15:51-52). అది అంత వేగముగా జరిగిపోతుంది. " ఒక వ్యక్తి మాయమైపోయినట్లు", అనుకోండి. మంచిది, ఈదినమున మనము ప్రపంచమును వెదికితే నేను ఊహిస్తాను, వారికి దాని గూర్చి ప్రతిరోజు 500 మంది ఈభూమీదనుండి అదృశ్యమవుతారు, కనీసము తెలియదు. కేవలము వారు పైకిలేచి అదృశ్యమవుతారు. మంచిది, ఎక్కువ మంది ఎత్తబడుటలోనికి వెళ్ళరు.

ఇప్పుడు, నేను మిమ్ములను భయపెట్టగోరుటలేదు. ఆరీతిగా అది ఉంటుందని నేను తలంచను కాని ఆయన కేవలము ఏమి చెప్పియున్నాడో దానిని మీకు చెప్పగోరుచున్నాను. మరియు మీకై మీరే దానిని తెలుసుకొంటారు. "నోవహు దినములలో యుండినట్లుగా 8మంది నీటి ద్వారా అక్కడ రక్షించబడిరి.." ప్రపంచములో నుండి కేవలము 8ఆత్మలు నీటి ద్వారా రక్షించబడ్డారు (1 పేతురు 3:18-21).

మంచిది, మీరంటారు, "ఓ, మై, నేను ప్రయత్నము చేయవలసిన పనిలేదు." నీకు అవసరమైన ఆ విధమైన విశ్వాసము నీకు లేదని అది చూపుతుంది. "బహుశ ఒక్కరే వెళ్ళబోవు చున్నటైతే, నేనే ఆ ఒక్కడిని (ఆమెన్), "కారణము నేను నమ్ముచున్నాను." చూడండి? ఆరీతిగానే నీవు నమ్మవలసియున్నావు. "నేనేయైయుంటాను", నిశ్చయముగా. ఆయనకు దగ్గరగా నేను జీవించగోరుచున్నాను, ఆయన వచ్చినపుడు ఆయన నన్ను తీసుకొనబోవుచున్నాడని నేను ఎరిగియున్నాను. నేను దానిని నమ్ముదును. కాబట్టి ప్రతి ఒక్కరు దానిని తప్పి పోయినట్లైతే, తన కృపద్వారా నేను మాత్రము అక్కడ ఉండబోవుచున్నాను, కారణము ఆయన నాకు దానిని వాగ్దానము చేసియున్నాడు, మరియు నేను అక్కడ యుందునని నేను ఎరుగుదును, ఏలయనగా ఆయన అబద్ధము ఆడలేదు.

నా ఆత్మ మరియు జీవము సాక్ష్యమిచ్చుచున్నది, ఆయన వచ్చుచున్నట్లుగానే ప్రతి దినము నేను జీవించుటకు ప్రయత్నించెదను. కాబట్టి ఆవ్యక్తిని నేనేగా ఉండబోవుచున్నాను. ఆరీతిగానే నీవు భావించవలసియున్నది. బహుశ అక్కడ 8 మంది ఉండబోవుచున్నట్లైతే, ఆ 8 మందిలో నేను ఒకనిగా ఉంటాను ఒకవేళ 500 మంది ఉండబోవుచున్నటైతే, ఆ 500 మందిలో నేను ఒకనిగా ఉందగోరుచున్నాను. మరొకరిని గూర్చి నాకు తెలియదు. కాని నేను ఆ 500 మందిలో ఒకనిగా ఉంటాను.

ఆ విధానములోనే నీవు దానిని గుర్తుంచుకోవాలి. నీవు ఆ రీతిగా దానిని గుర్తుంచుకోకపోతే నీ విశ్వాసముతో ఏదో అక్కడ తప్పువున్నది. చూడండి, అప్పుడు ఇంకనూ నీవు రక్షించబడియున్నావని నీకు నిశ్చయతలేదు. దాని గూర్చి నీవు కేవలము ఊహించుచున్నావు. అది నీవు చేయవద్దు. (1)

క్రీస్తు ప్రత్యక్షమవటానికి మరియు క్రీస్తు రావటానికి మధ్య భేదము ఎంత మందికి తెలియును? అవి రెండు వేర్వేరు మాటలైయున్నవి. ఇప్పుడు ప్రత్యక్షమవటం, రావటం వెంటనే ఉంటాయి. ఆయన మన మధ్య ప్రత్యక్షము కావటము, ఆయన ఒకసారి చేసిన కార్యములను (తన సంఘములో) చేయటం. ఇప్పుడు, నీవు ఆ సంఘములో భాగమైయున్నావు, మరియు కృపద్వారా నీవు నమ్ముచున్నావు. నేను ఆ సంఘము యొక్క సభ్యుడనైయున్నాను.

ఇప్పుడు, నేను ఒక భోదకునికాను, నేను కాదని మీకు తెలుసు. దానిని చేయుటకు నాకు విధ్యలేదు. కొన్నిసార్లు దైవజనుల ప్రక్కన, ఆ కార్యాలయమునకు పిలువబడినవారి ప్రక్కన నేను నిలబడుచున్నప్పుడు అయిష్టముగా యుంటాను, అక్కడ అపొస్థలులు, ప్రవక్తలు, కాపరులు, ఉపదేశకులు, సువార్తికులువున్నారు. అందరూ అపొస్తలులు కారు, అందరూ ప్రవక్తలుకారు, అందరూ ఉపదేశకులుకారు, అందరూ సువార్తికులు కారు, నేను ఇక్కడ నిలబడియున్నాను.

ఒక కాపరిలేక ఒక ఉపదేశకుని నుండి నా సేవ భిన్నముగా యున్నది. నేను కాదు, సోదరులారా, నేను తప్పులు చెపితే, నన్ను క్షమించండి. అది నాభావముకాదు. కాని ఇది నా పరిచర్యయైయున్నది, ఆయన ఇక్కడయున్నాడని ప్రకటించుటయే. (2)

నాపని, దేవుడు అందుకొరకే నన్ను పిలిచియున్నాడని నేను నమ్ముతాను... కొన్ని వ్యక్తిగతమైన సంగతులనే ఈరోజు చెప్పవలసియున్నది. కారణము నేను అదే చేస్తానని నేను మీకు చెప్పాను, మరియు ప్రపంచమునకు అదే చెపుతాను. నాపని, ఏమైయున్నదని నేను నమ్ముతాను? అది వచ్చుచున్న వాక్యమును సూచించుటయే, అది క్రీస్తైయున్నాడు. మరియు తనలో క్రీస్తును కలిగినవాడు వెయ్యేండ్లపాలనను మరియు అక్కడే తిన్నగా కలిగియున్నాడు. కారణము ఆయన వాక్యమైయున్నాడు. (3)

ప్రవక్త చెప్పియున్నాడు: నేను దీనిని చెప్పగోరుదున ఇదివరకు ఎన్నడూ నేను దానిని చెప్పలేదు, కాని లేఖనము ప్రకారము, 1933వ సం?లో ఆ నదిదగ్గర ఆయన చెప్పియున్న ప్రకారము, ఆయన ఏమిచెప్పాడు, ప్రతిదే ఖచ్చితముగా అలాగే జరిగియున్నది. నేను దానిని చేయలేను, కాని ఈవర్తమానము యేసుక్రీస్తును ప్రపంచమునకు పరిచయము చేస్తుంది. "బాప్తిస్మమిచ్చు యోహాను మొదటి రాకడను సూచించుటకు పంపబడినట్లుగానే, ఈ వర్తమానము రెండవ రాకడును సూచిస్తుంది." వర్తమానము ముందుకు వెళు తుంది.(4)

మరియు మరొకసారి: వినండి, సోదరులారా, నేను క్రీస్తుముందు మిమ్ములను ప్రమాణ పూర్వకముగా పనిచేయవలసినదిగా ఆదేశించునది ఏమనగా, మీ శాంతిలోని ఈ భాగమును పట్టుకొని యుందండి, మీరు ఆత్మ సంభంధియైతే మీరు దానిని గ్రహిస్తారు. చూడండి? ఆనది యొద్ద ఆయన చెప్పిన ఆ మొట్టమొదటి కార్యము ఏమిటో మీకు తెలియదా? ఆయన ఏమి చెప్పాడో మీకు గుర్తులేదా? "బాప్తిస్మమిచ్చు యోహాను క్రీస్తు యొక్క మొదటి రాకడును సూచించుటకు పంపబడినట్లుగా నీ వర్తమానము... ఈవర్తమానమే క్రీస్తు యొక్క రెండవ రాకడను సూచిస్తుంది. ప్రభువు యొక్క దూత చెప్పినది అదియే.

ఇప్పుడు, మీరు గమనించండి, ఇప్పుడు, "బాప్తిస్మమిచ్చు యోహానువలె.." మీ అందరూ దానిని వినియున్నారు. పుస్తకములలో మీరు దానిని చదివియున్నారు, అక్కడ నిలబడి యున్న ప్రజలు దానిని వినినట్లు మీరు వినియున్నారు. ప్రతిదీ వినియున్నారు. దేవుని దూత దానికై అది ఆవర్తమానమును చెప్పినది, "బాప్తిస్మమిచ్చు యోహాను క్రీస్తు యొక్క మొదటి రాకడను సూచింటకు ముందుగా పంపబడినట్లుగా, నీవును ఈ వర్తమానముతో పంపబడ్డావు. అది క్రీస్తు రెండవ రాకడను సూచిస్తుంది". ఇప్పుడు, "వర్తమానము", (5)

సంఘము ప్రసవనొప్పులు గుండా వెళ్ళుచున్నది. ఇప్పుడు ఆయన సన్నిధిలో నీవు నీయొక్క ఎంపికను చేసుకోవా? ఖచ్చితముగా వాక్యమును నేను మీకు చూపించియున్నాను. ఆయన ఏమి చెప్పియున్నాడో, దానిని ఆయన చేస్తాడు. కాని అది ఏమైయున్నది? మనుష్యకుమారుడు, "దేవుని వాక్యము రెండంచుల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగలదై, హృదయము యొక్క ఆత్మ యొక్క రహశ్యములను వివేశించును". (హెబ్రీ 4:12-13). ఖచ్చిముగా ఆ వాక్యము భూమిమీద దేవుని కుమారునిలో శరీరధారిగా మారినపుడు అది యున్నట్లుగా, ఇప్పుడు ఆక్రమములోనుండి వధువును పిలుచుటకు ఆయన వచ్చినట్లుగా దేవుని కుమారుని ద్వారా అది ప్రత్యక్షపర్చబడుచున్నది.

"దానిలో నుండి బయటకు రండి. వేరుగా యుండండి," అని ప్రభువు చెప్పాడు. వారి. అపవిత్రమైన కార్యములను ముట్టవద్దు, మరియు దేవుడు మిమ్మును చేర్చుకొనును

(2కొరింథీ 6:17-18).

మీ యొక్క పూర్తి జీవితమును దేవునికి లోపరుచుటకు మీరు సిద్ధముగా యున్నారా? మీరు అలాగైతే, మీ పాదములమీద నిలబడి చెప్పండి, “దేవుని కృపద్వారా ఇప్పుడే నాలోని సర్వమంతటితో నేను దానిని అంగీకరించుచున్నాను”.

హల్లెలూయ, దేవునికి మహిమ. మీరు ఆయనను నమ్ముచున్నారా? అలాగైతే మీ చేతులను పైకెత్తి నాతో ప్రార్ధన చేయండి. మీ పొరపాటును ఒప్పుకొనండి. ప్రసవనొప్పులు, చనిపోవుట కష్టమైయున్నది. కాని ఇప్పుడే తిన్నగా చనిపోండి (యోహాను 12:24-25). చనిపోండి. మీ సొంత అవిశ్వాసము నుండి బయటకురండి, దాని నుండి బయటకురండి. ఇది ప్రత్యక్ష పర్చబడిన దేవుని వాక్యమైయున్నది, యేసు భూమి మీదకు వచ్చినప్పటివలె ఇది యున్నది యేసు క్రీస్తు మరలా మీ మధ్యయున్నాడు, ఋజువు చేయబడినాడు.

అబ్రహాము ఆ సంఘటన జరిగిన తరువాత వెంటనే కుమారుని (వాగ్దాన కుమారుడు) పొందెను (యెహోవా అబ్రహాముకు ప్రత్యక్షమైనపుడు), (ఆది 18), మరియు యేసు మరలా వచ్చుచున్నాడు. అది ఆయన ఆత్మయైయున్నది. ఆయన భూమికి ఎంతో దగ్గరగా యున్నాడు. వచ్చుటకు ఎంతో దగ్గరగా యున్నాడు, నీవు ఆయనను స్వీకరించుటకు సిద్ధముగాయున్నట్లైతే, ఆయన నిన్ను స్వీకరించుటకు సిద్ధముగా యున్నాడు. ఇప్పుడు, మీ చేతులను పైకెత్తి నాతో ప్రార్ధన చేయండి.

ప్రభువైనదేవా, యాజకులందరూ ఆలాగుననే బలిపీఠములను పట్టుకొనియుండండి. ప్రజలు ఎలుగెత్తి మొర్రపెట్టనియ్యండి. ప్రభువా, బలవంతుడైన సజీవుడైన దేవుని సన్నిధిని వారు గ్రహించులాగున, అగ్నిస్తంభము మరియు మేఘస్థంభము ప్రజలలోనికి వెళ్ళి వారిని నిమ్మళపరుచునుగాక. ప్రభువా దానిని దయచేయుము. వారిని అంగీరించండి. ప్రతి ఒక్కరి కొరకు యేసు క్రీస్తు నామములో ఈ ప్రార్ధన చేయుచున్నాను. పరిశు ద్ధాత్మలేని ప్రతి ఒక్కరిని పరిశుద్ధాత్మతో నింపుము. ప్రభువా, ఈ ఉద్యమము, ఈ కూటముయొక్క ఉజ్జీవము, పరిశాద్ధాత్మయొక్క గొప్ప శక్తివంతమైన ఒక కృమ్మరింపుగా ఇప్పుడే తిన్నగా బ్రద్దలగునుగాక. రోగులు స్వస్థపడుదురుగాక, గ్రుడ్డివారు చూచుదురుగాక, కుంటివారు నడుచుదురుగాక, సజీవ దేవుని యొక్క ప్రత్యక్షత, ఈ మధ్యాహన్నము జరిగినట్లుగా, ప్రజలలోనికి తేబడునుగాక, మరియు ప్రజలు దానిని స్వీకరించుదురుగాక. యేసుక్రీస్తు నామములో దానిని అడుగుచున్నాను. (6)

మీయొక్క పూర్తి జీవితమును దేవునికి లోపరుచుటకు మీరు సిద్ధముగా యున్నారా? మీరు అలాగైతే, మీ పాదములమీద నిలబడి చెప్పండి, “దేవుని కృపద్వారా ఇప్పుడే

నాలోని సర్వమంతటితో నేను దానిని అంగీకరించుచున్నాను".

హల్లెలూయ, దేవునికి మహిమ. మీరు ఆయనను నమ్ముచున్నారా? అలాగైతే మీ చేతులను పైకెత్తి నాతో ప్రార్ధన చేయండి. మీ పొరపాటును ఒప్పుకొనండి. ప్రసవనొప్పులు, చనిపోవుట కష్టమైయున్నది. కాని ఇప్పుడే తిన్నగా చనిపోండి (యోహాను 12:24 – 25). చనిపోండి. మీ సొంత అవిశ్వాసము నుండి బయటకురండి, దాని నుండి బయటకురండి. ఇది ప్రత్యక్ష పర్చబడిన దేవుని వాక్యమైయున్నది, యేసు భూమి మీదకు వచ్చినప్పటివలె ఇది యున్నది యేసు క్రీస్తు మరలా మీ మధ్యయున్నాడు, ఋజువు చేయబడినాడు.

అబ్రహాము ఆ సంఘటన జరిగిన తరువాత వెంటనే కుమారుని (వాగ్దాన కుమారుడు) పొందెను (యెహోవా అబ్రహాముకు ప్రత్యక్షమైనపుడు), (ఆది 18), మరియు యేసు మరలా వచ్చుచున్నాడు. అది ఆయన ఆత్మమైయున్నది. ఆయన భూమికి ఎంతో దగ్గరగా యున్నాడు. వచ్చుటకు ఎంతో దగ్గరగా యున్నాడు, నీవు ఆయనను స్వీకరించుటకు సిద్ధముగాయున్నట్లైతే, ఆయన నిన్ను స్వీకరించుటకు సిద్ధముగా యున్నాడు. ఇప్పుడు, మీ చేతులను పైకెత్తి నాతో ప్రార్ధన చేయండి.

ప్రభువైనదేవా, యాజకులందరూ అలాగుననే బలిపీఠములను పట్టుకొనియుండండి. ప్రజలు ఎలుగెత్తి మొర్రపెట్టనియ్యండి. ప్రభువా, బలవంతుడైన సజీవుడైన దేవుని సన్నిధిని వారు గ్రహించులాగున, అగ్నిస్తంభము మరియు మేఘస్థంభము ప్రజలలోనికి వెళ్ళి వారిని నిమ్మళపరుచునుగాక. ప్రభువా దానిని దయచేయుము. వారిని అంగీరించండి. ప్రతి ఒక్కరి కొరకు యేసు క్రీస్తు నామములో ఈ ప్రార్ధన చేయుచున్నాను. పరిశు ద్ధాత్మలేని ప్రతి ఒక్కరిని పరిశుద్ధాత్మతో నింపుము. ప్రభువా, ఈ ఉద్యమము, ఈ కూటముయొక్క ఉజ్జీవము, పరిశాద్ధాత్మయొక్క గొప్ప శక్తివంతమైన ఒక కృమ్మరింపుగా ఇప్పుడే తిన్నగా బద్దలగునుగాక. రోగులు స్వస్థపదుదురుగాక, గ్రుడ్డివారు చూచుదురుగాక, కుంటివారు నడుచుదురుగాక, సజీవ దేవుని యొక్క ప్రత్యక్షత, ఈ మధ్యహన్నము జరిగినట్లుగా, ప్రజలలోనికి తేబడునుగాక, మరియు ప్రజలు దానిని స్వీకరించుదురుగాక. యేసుక్రీస్తు నామములో దానిని అడుగుచున్నాను. (6)

"నరపుత్రుడా ప్రవచింపుము, ఈ యెముకలు బ్రతుకగలవా?" (యెహెజ్కేలు 37:1–14). "ప్రవచింపుము. ఈ యెముకలు బ్రతుకగలవా? "యెహెజ్కేలులో ఎండిన యెముకలు యొక్క శివశలు ముందుకు రావటం గమనించండి? వాటిమీద క్రొత్త చర్మము కప్పినప్పుడు కాదు, వాటి మీద గాలి ఊదబడినపుడు మాత్రమే వాటికి జీవము వచ్చినది. జీవము యొక్క నాల్గవ వర్తమానము తిరిగితేబడినపుడు, జీవము తిరిగి వాటికి వచ్చినది. "నేను పునరుద్ధరిస్తాను, అని ప్రభువు శెలవిచ్చియున్నాడు". హల్లెలూయ. మహిమ. దేవునికి మహిమ.

నాల్గవ వెలుగువచ్చి అదే గురుతులను ముందుకు తెస్తుంది. గమనించండి. నీతికరణము గుజ్జును తెచ్చినది, శుద్ధీకరణము తిరిగి బెరడును తెచ్చినది పరిశుద్ధతయొక్క సిద్ధాంతములు, ఆకులను ఏది తెచ్చినది? పెంతికొస్తువారు. ఏమిటది? పెంతికొస్తువారు, ఆకులు, చేతులతో చప్పట్లు కొట్టటం, సంతోషము, ఆనందించటము, పెంతికొస్తువారు. ఏమిటి? నాల్గవది వాక్యమే. వాక్యము శరీరధారి కావటము, పునరుద్ధాన ఋజువు స్వయముగా యొక్క ఫలములు గురుతు, చివరిగా క్రీస్తు నీతికరణము తరువాత నాటబడినాడు, శుద్ధీకరణము తరువాత పరిశుద్ధాత్మ బాప్తిస్మము తరువాత నాటబడినాడు. ఇప్పుడు సంస్థలు నాటబడినాడు, చనిపోయినవి. మరియు క్రీస్తు తనకు తాను పరిమిడ్ యొక్క మూతవలె మరలా కేంద్రమైనాడు.

మొదటి వరుస, నీతికరణము, శుద్ధీకరణము, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము, తరువాత మూత (బిరీ) వస్తుంది. అది ఏమైయున్నది? ఆపరిశుద్ధాత్మ గుత్తి సాన పెట్టబడియున్నది, ఆవిధముగా ఆయన వెళ్ళిపోయినపుడు కలిగియున్న అదే విధమైన పరిచర్యతో అది ఫిట్ అవుతుంది. మరలా ఆయన తిరిగివచ్చినపుడు సమస్తమును అది ఎత్తబడుటలో పట్టుకొంటుంది, అక్కడవారు, నీతీకరించబడి, శుద్ధీకరించబడి, పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందియున్నారు. పిరమిడ్ మరలా నిలబడుతుంది. దేవుని గృహము మరలా (7). జీవిస్తుంది. జీవవృక్షము మరలా ఎదుగుచున్నది (7).

ఎవరైననూ ఆయన ఎప్పుడు వచ్చుచున్నాడో తాము ఎరిగియున్నామని చెప్పినట్లైతే, మీకు తెలుసా, వారు ప్రారంభమునుండియే తప్పులో యున్నారు, కారణము అది ఎవరికి తెలియదు. కాని అది ఇప్పుడే యైయున్నదన్నట్లుగా మనము ఈదినమున జీవించాలి.

నేను ప్రతిరోజు ఏమి చేయగోరుదునో ఆయన వచ్చినపుడు అదే చేస్తూ యుంటాను. నావిధి నిర్వహణ స్థావరము నుంచే, నేను పనిచేయుచున్న స్థలము నుండే నేను తిన్నగా పట్టుకొనబడిపైకి వెళ్తాను, దానికంటే మరొక ఇతర మంచి స్థలము నాకు తెలియదు. కాబట్టి 'ఆయన వచ్చువరకు మనము ముందుకే కొనసాగుదాము (8).

జయోత్సాహముతో, విశ్వవ్యాప్తమైన ఒక సంఘమును బట్టి నేను కృతజ్ఞుడను, అది ముందే నిర్ణయింపబడినది, పిలువబడినది, ముద్రించబడినది, మరియు ఆశరీరమునకు నిర్ధారించబడినది. ఆసియాలో, ఆఫ్రికాలో, రోములో, ఇండియానాలో అన్ని రాష్ట్రముల గుండా, ప్రతిచోట నేను వారిని కనుగొంటాను. ప్రపంచమంతా జయోత్సాహముతో, అసంఘమును నేను కనుగొంటాను, నీవు శరీరములోనికి వచ్చియున్నావని ఎవరికి తెలుసు. నీబైబిలులో నీవు చెప్పావు, "దీనిని ఒప్పుకొనని ప్రతిఆత్మ, తప్పు ఆత్మయైయున్నది, క్రీస్తు విరోధి ఆత్మ. క్రీస్తు మన శరీరములోనికి వచ్చి యున్నాడని, దీనిని ఒప్పుకొనని ప్రతిఆత్మ, క్రీస్తు విరోధి "ఆత్మమైయున్నది." (యోహాను 4:1-3 యోహాను 7), (9)

ఇప్పుడు, వర్తమానము మీద చాలా తిన్నగా నేను మాట్లాడుచున్నాను, మరియు

యేసు ఉదయమున కాని లేక ఈరాత్రికికాని రాబోవు చున్నాడనే అభిప్రాయము క్రింద కొందరు ప్రజలుయున్నారు. నేనును. ఇప్పుడు, ఆయన రాదని నేను చెప్పుటలేదు. మరలా వచ్చే వారము వరకు ఆయన రాకపోవచ్చు. అది వచ్చే సంవత్సరము కావచ్చు. అది 10 సం? లకు కానచ్చు. ఆయన ఎప్పుడు వస్తున్నారో నాకు తెలియదు. కాని ఒక్క విషయాన్ని మీమనస్సులో యుంచుకోండి: ప్రతి నిమిషము, ప్రతిఘడియ మీరు సిద్ధముగా యుండండి. (మత్తయి 24:44). చూడండి? ఆయన ఈరోజు రాని యెడల, ఆయన రేపు వస్తాడు. ఆయన వచ్చుచున్నాడని, దానినే మీ మనస్సులో యుంచుకొనండి.

ఈ భూమిమీద నా చివరిఘడియ ఎప్పుడైయుండబోవుచున్నదో నాకు తెలియదు మనలో ఎవరికీ తెలియదు. మరియు ఆయన ఎప్పుడు వచ్చుచున్నాడో మనలో ఎవరికీ తెలియదు. తనస్వంత మాటను బట్టి కనీసము ఆయనకు కూడా తెలియదు (మత్తయి 24:36). ఆయన ఎప్పుడు వచ్చునో తండ్రి మాత్రమే ఎరుగునని ఆయన చెప్పిన్లు కనీసము ఆయన ఎప్పుడు వచ్చునో కుమారునికే తెలియదు. అది దేవుడు ఆయనను మన యొద్దకు పంపినప్పుడైయున్నది. కాని ఆయన రాకడ కొరకు మనము ఎదురుచూస్తున్నాము. మరియు ఆయన నాతరములో రాని యెడల, ఆయన తరువాత తరములో వచ్చును. ఆయన ఆతరములో రానియెడల తరువాత తరములో వచ్చును. కాని నాకైతే, ఇంకా సమయము ఎంతమాత్రము మిగిలియుందని నేను చూచుటలేదు. నేను కేవలము..., నాకైతే, ఏక్షణములో నైనా అది జరుగవచ్చును. కాని ఇప్పుడు, అది ఇప్పుడు అని నాభావము కాదు. ఆకాశములు "మార్పుచెందటం మరియు ప్రతిదీ.. ఆరాకడను గూర్చి నేను మాట్లాడుటలేదు. నేను ఎత్తబడుటను గూర్చి మాట్లాడుచున్నాను. చూశారా, ఆయన మూడు రాకడలను చేయును. ఆయన మూడు కుమారనామములలో వచ్చాడు. ఆయన మూడు వ్యక్తిత్వములలో వచ్చాడు. తండ్రీ, కుమార, పరిశుద్ధాత్మ. చూడండి? అదంతయూ అదే క్రీస్తు, ఎల్లప్పుడు అదే దేవుడు.

ఇప్పుడు, మూడు కృపా కార్యములను చేయుటకు ఆయన వచ్చాడని మనకు తెలుసు: నీతికరణము, శుద్ధీకరణము, పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము, దేవునిలో ప్రతిదీ మూడులలో సంపూర్ణము చేయబడినది. తన వధువును మొదటగా ఆయన విడిపించుటకు వస్తాడు, రెండవదిగా తన వధువును ఎత్తబడుటలో తీసుకొని వెళ్ళుటకు వస్తాడు. మూడవదిగా తనవధువుతో వస్తాడు, రాజు మరియు రాణి. ఆ విధమైన రాకడను అనేకమంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. కాని ఆయన ఈసారి వచ్చినపుడు కనీసము ఎవ్వరికి తెలియదు కాని, సిద్ధపడినవారు ఆయనవచ్చినపుడు తెలుసుకొంటారు. అక్కడ ఆ ప్రజలులేనట్లుగా వుంటుంది. వారికి ఏమి జరిగినదో వారికి తెలియదు. ఒక్క క్షణములో వారు పట్టుకొనబడిపోతారు. వారు కేవలము అదృశ్యమైపోతారు, ఒక్క క్షణములో ఒక్క రెప్పపాటులో వారు మార్పుచెందుతారు. కాబట్టి దాని కొరకే సిద్ధపడండి. ఒక ఉదయమున నీవు ప్రేమించిన ఒకరిని నీవు తప్పిపోవటము భయంకరమైన సంగతి, ఎవ్వరూ వారిని

కనుగొనలేరు. అది జరిగిపోయినది మరియు నీవు తప్పిపోయావని తెలుసుకొనుట చాలా చెడ్డ సంగతికాదా? కాబట్టి కేవలము దేవుని ముందు వుండండి. (10)

మరొకసారి, క్రీస్తు మొదటిరాకడ మర్త్యమైనది. ఆయన మూడు సార్లు వస్తాడు. క్రీస్తు మూడులోయున్నాడు. మొదటిరాకడ, ఆయన ఒక మర్త్యునిగా వచ్చి రక్తము కార్చి చనిపోవును. అది నిజమేనా? అది ఆయన మొదటి రాకడ. రెండవ రాడక ఎత్తబడుటయైయున్నది. ఆయనను ఆకాశములలో మనము కలుసుకొంటాము - అమర్త్యమైనది. ఆయన మూడవరాకడ ఆయన అవతారమెత్తిన దేవుడైయున్నాడు! భూమి మీద ఏలుటకు దేవుడైన ఇమ్మానుయేలు. అది నిజము. కేవలము మూడు.

ఈ దేశమంతటా, ప్రపంచము చుట్టూ నిద్రించుచున్న వారందరుకాక, ప్రభువా, వీరిని ఈ పరిచర్యకు నీవు ఇచ్చియున్నావు. వారిలో ఎదురుచూచుచున్న ఎందరో ధన్యులైన పరిశు ద్ధులను ఈ సమాధులు నిలిపియుంచినవి. కాని అది చెప్పబడినట్లుగా, ఆమీదట సజీవులమై నిలచియుందు మనము నిద్రించిన వారిని అడ్డగించము. బూర మ్రోగుతుంది, క్రీస్తునందున్న మృతులు మొదట లేస్తారు అప్పుడు మనము వారితో కూడా కొనిపోబడుదుము. (1థెస్స 4:13-17). దేవుని మహిమ భూమిమీద ఉన్నప్పుడు, అది సంఘమును లోకము నుండి దాచివేయును. అది వెళ్ళి పోయినపుడు అది కనీసము చూడలేదు.

తండ్రివైనదేవా, వీరిని నీ చేతులలో దాయుము. వారు నీవారైయున్నారు. దేవా మేము ఎల్లప్పుడును నీముందు దీనులముగా నడుస్తామని నేను ప్రార్థించుచున్నాను. ఎంత కాలమో మాకు తెలియదు. అది ఎంత కాలమో తెలసుకొనుటకు మేము ఇష్టపడుట లేదు. అది మాపనికాదు. నీవు ఎప్పుడు వస్తావో తెలసుకొనుట మా ఇష్టముకాదు ప్రభువా, మా ఇష్టమేమనగా నీవు వచ్చువరకు దీనులుగా ఉండుట, (1పేతురు 5:5-7) మరియు నీతో నడుచుటయే. తండ్రీ అది మా ఆశయైయున్నది, అదేమనగా నీవు అప్పుడప్పుడు మామధ్య నిన్ను నీవు కనపరుచుకొనుటయే, అప్పుడు మేము ఇంకనూ నీతో నడుచుచున్నట్లు చూడగలము.

మాగత పాపములను క్షమించుము. భవిష్యత్లో సాతాను యొక్క ప్రతి ఉచ్చు నుండి మమ్ములను కాపాడి నడిపించుము. మా తండ్రివైన ఓ దేవా, మమ్ములను నడిపించుము, త్రోవ చూపించుము. మా పాపములను క్షమించి నీ పిల్లలుగా యుండుటకు సహాయము ? చేయుము. మేము పేదవర్గానికి చెందిన ప్రజలము. సంఘశాఖల ద్వారా ఈ లోకము యొక్క సమాజముల ద్వారా మేము వెలివేయబడినవారము, మేము అంతమును చూస్తాము, అంత్యకాలమును చూచుటకు నీ వాక్యముపట్ల ఆత్మసంభంధమైన కనుదృష్టిని బట్టి నీకు వందనములు. కారణము పరలోకమునుండి ఆగొప్ప రాళ్ళతో కొట్టబడుటకు ఈ కార్యములు తప్పకరావాలి (ప్రకటన 16:17-21). ప్రభువా, ఆ దినమున ఇక్కడ

యుండకుండ నీ సన్నిధిలోనికి వెళ్ళిపోవుటకు, నీరొమ్ము మీదకు ఎగిరిపోవుటకు మాకు సహాయము చేయుము. (12)

ఇప్పుడు, సాధారణమైన పునరుద్ధానము జరుగువరకు మిగిలిన ఇశ్రాయేలు లేవరు (ప్రకటన 20:11–15 యోహాను 5:28–29). ఇప్పుడు, ప్రభువైన యేసు వచ్చినపుడు, ఆయన రాకడను నిజముగా ప్రేమించేవారు, దాని కొరకు జీవించుచున్నవారు, ఆయన ఆకాశములో ప్రత్యక్షమైనపు, క్రీస్తులో చనిపోయిన మృతులు లేచి, ఒక్క క్షణములో మార్పు చెందుతారు. మిగిలిన వారికి దాని గూర్చి ఏమియు తెలియదు. గుర్తుంచుకోండి, పట్టణములో యున్నవారికి వారు ప్రత్యక్షమైనారు (మత్తయి 27:51–52), చూడండి, ఎత్తబడుట ఆరీతిగాయుంటుంది. మనము ఒకరిని ఒకరు చూచుకొంటాము, మరియు వారిని చూస్తాము. మిగిలిన లోకము వారిని చూడదు, ఒక రహశ్యముగా ఎత్తికొనపోబడుటగా అది యుంటుంది, ఆ సమయము కొరకు ఎదురుచూస్తున్నాము. తరువాత భూమి మీదకు వచ్చి వెయ్యి సంవత్సరములు మహిమకరమైన వెయ్యేండ్లపాలనకు తిరిగివస్తాము. కడమ మృతులు ఒక వెయ్యి సంవత్సరముల వరకు బ్రతకలేదు. మరియు తరువాత సాధారణమైన పునరుద్ధానము వస్తుంది, అప్పుడు ఇశ్రాయేలీయులందరూ... (ప్రకటన 20:4–6), (13)

యేసును మీ హృదయమంతటితో ప్రేమిస్తున్నారా. సామాన్యముగా యుండండి. ఎన్నడూ దేనినీ అనుకరించుటకు ప్రయత్నించవద్దు కేవలము దేవునిముందు సామాన్యులుగా బియుండండి, కారణము నీవు దానిని ఎంత ఎక్కువగా అనుకరిస్తావో, అంత ఎక్కువగా ఆయన నుండి నీవు దూరమైపోతావు. చూడండి? కేవలము సామాన్యముగా ఆయనను నమ్మండి.

సరే, “ఇప్పుడు అనుకొందాము, ఆయన ఎప్పుడు వస్తాడు? ఆయన ఈరోజు వస్తే మంచిదే, ఇప్పటి నుండి 20 సం?ల తరువాత వస్తే ఇంకా మంచిదే. ఇప్పుడు నడుస్తూయున్నట్లుగా నేను అప్పుడు నడుస్తాను, ఆయనను వెంబడిస్తూయుంటాను. ప్రభువా, నీవు ఎక్కడైనా నన్ను వాడుకొంటే, ప్రభువా, ఇక్కడ నేనున్నాను. ఈరోజునుండి 100 సం? లకు అది అయితే, నా గొప్ప, గొప్ప గొప్ప, గొప్ప మునిమనవళ్ళు ఇంకనూ ఆయన వచ్చుట చూస్తే, ప్రభువా, అది ఎప్పుడైయుండబోవుచున్నదో నాకు తెలియదు, నీతోనే ఈరోజు తిన్నగా నన్ను నడువనిమ్ము. “కారణము ఎక్కడో చిన్న కునుకు తీసినట్లుగా ఆదినమున అదే రీతిగా నేను తిరిగి లేస్తాను.” (14)

అంత్యకాలములో మనము జీవించుచున్నామని నేను నమ్ముచును. ప్రతి ఒక్కరూ దరిదాపుగా దానిని నమ్ముదురని నేను తలస్తాను. ఈలోక చరిత్ర యొక్క అంతములో మనము జీవించుచున్నామని, లేఖనములను చదువువారు, కనీసము ఒక విశ్వాసియైనా ఎరుగును.

దానిని వ్రాయుటలో ఉపయోగము లేదు, కారణము దానిని చదవటానికి ఎవరూ అక్కడ యుందురు. అది కాలము యొక్క అంతములో యున్నది. అది ఎప్పుదు, నాకు తెలియదు. అది ఎంతకాలము పడుతుంది, కనీసము పరలోకములోని దూతలకు కూడా ఆఘడియగాని అనిమిషముగాని తెలియదు, కాని ప్రభువైన యేసు చేత మనకు చెప్పబడినది, అదేమనగా ఈ సంగతుల జరుగుట ప్రారంభమైనపుడు, మీ తలలు పైకెత్తండి మీ విమోచన సమిపమైనది (లూకా 21:25-28). (15)

ప్రపంచ చరిత్ర యొక్క ముగింపు దృశ్యములలో నేను జీవిస్తున్నందుకు దేవునికి నేను కృతజ్ఞుడనైయున్నాను. నాకు తెలియదు, జగత్తువునాదికి ముందే దేవుడు తన ప్రణాళికనంతా సిద్ధముచేసి, "నీవు ఏయుగములో భూమికి వెళ్ళి భోధచేస్తావు, అని నన్ను అడిగితే, నేను ఆయనతో ఈయుగమునే నేను కోరుకొంటాను అని అంటాను. నేను ఆరీతిగా చెప్పవలసియున్నది, కారణము ఇది సువర్ణయుగమైయున్నది.

ఆయన భూమిని దర్శించబోవుచున్న ఈ సమయములోనే నిశ్చయముగా నేను ఇక్కడ యుండుటకు ప్రేమిస్తాను. కాని ఇంకనూ ఇప్పుడే, ఇది ఒక గొప్ప సమయమైయున్నది. కారణము ఆయన తాను విమోచించిన ప్రజలను తీసుకొని వెళు ్ళటకు ఈ సమయములోనే వచ్చుచున్నాడు. పునరుద్ధానము సమీపమైయున్నది, అప్పుడు విమోచించబడిన వారందరూ. ముందుకొస్తారు. చనిపోవుచున్న ప్రజలతో మాట్లాడుట ఎలాటి మహిమకరమైన సంగతి: గొప్ప సమయము.

దాని గూర్చి మనము ఆసక్తితోయున్నాము. చరిత్రముగించబడుచున్నదని మనము ఎరుగుదుము. ప్రపంచ చరిత్ర త్వరగా ముగించిపోవును. ఒక విశ్వాసిగా, నేను వెయ్యేండ్ల పాలనను నమ్ముతాను, ఈభూమి మీద క్రీస్తుతోపాటు వెయ్యేండ్లు పిలుబడి చేయుట ప్రభువైన యేసు భౌతికముగావచ్చి, ఒక భౌతికమైన, తన రక్తము ద్వారా మహిమపర్చబడిన ప్రజలను తీసుకొని వెళ్ళును. (16)

=పటపతీపఅఌపం:

1. మూడవ ముద్ర, పేజీ 258-239.
2. అప్పటినుండి (62-0713) పేరా. 102.
3. పలకబడిన వాక్యమే అసలు విత్తనము (62-0318%వీ%) పేజి. 20.
4. యేసు వైపు చూచుట. (63-1229) పేజీ. 7.

5. ప్రశ్నలు మరియు జవాబులు (61–0112) పేజీ 571. పేర 384–385.
6. ప్రసవనొప్పులు (65–0124) పేజి 40–41.
7. వధువు యొక్క పునరుద్ధరణ. పేరా 75–76.
8. మూడవ ముద్ర, పేజీ 230–231.
9. అతీతమైన సూచన (59–1227%వీ%) పేర 144.
10. బద్ధలైన తొట్లు (64–0726) పేరా 12–15.